క్లుప్తంగా

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎండీ రియాజ్

భువనగిరిటౌన్ : గ్రంథాలయాల అభివృద్ధి కి కృషి చేస్తానని రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణం లోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో మౌలిక వసతులు, కావాల్సిన బుక్స్‌ను అందుబాటులో ఉంచే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, గ్రంథాలయం సెక్రటరీ సుధీర్ బాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న యాక్షన్ ప్లాన్



ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న మున్సిపల్, మెప్మా అధికారులు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. 18 ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేసి వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, డీఈ కొండల్‌రావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మందుల సామేలు



మొక్క అందజేస్తున్న ఎమ్మెల్యే సామేలు

మోత్కూరు: ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియామకమైన మంత్రి అడ్లూరు లక్ష్మణ్‌కుమార్‌ను శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కలిశారు. ఆయనకు మొక్క అందజేసి శాలువాతో సన్మానించారు.

దాతలు సహకరించాలి

మోత్కూరు: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. శనివారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధానోపాధ్యాయుడు తాడూరు కృపాకర్‌రెడ్డి, సరళ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు, పాఠశాల పూర్వ విద్యార్థి, ట్రాన్స్‌కో ఏఈ తాడూరు మనోరంజన్‌రెడ్డి రూ.2.75 లక్షల వ్యయంతో నిర్మించిన పాఠశాల ఆర్చిని శనివారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ రామారావు ఒక్కొక్కరికి సమకూర్చిన రూ.5,116ల చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు డి.అరవిందరాయుడు, ఎంఈవో తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ, లక్ష్మణ్, మాజీ సర్పంచ్‌లు బయ్యని పిచ్చయ్య, అంజయ్య, వెంకటేశ్వర్లు, నాయకులు పైళ్ల సోమిరెడ్డి పాల్గొన్నారు.

వేముల మహేందర్‌కు నివాళి

భువనగిరిటౌన్: పట్టణంలోని సుందరయ్య భవనంలో వేముల మహేందర్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, నాయకులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, మాటూరు బాలరాజు, బొలగాని జయరాములు, గడ్డం వెంకటేష్, ఎదునూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వేముల మహేందర్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, బట్టు రామచంద్రయ్య, బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ, మాటూరి బాలరాజు, జల్లెల పెంటయ్య, గంగదేవి సైదులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంపై సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని శనివారం కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ప్రధాన పురోహితులు బ్రహ్మశ్రీ రేవల్లి రాజుశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల్లో శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షుడు ఉంగ్రా లింగారెడ్డి భాగ్యమ్మ, ఆలయ అర్చకుడు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మణి, యాట వెంకన్న, వర్రె నర్సింహ, వేముల సైదులు, కొణతం కృష్ణారెడ్డి, యానాల నర్సిరెడ్డి, లింగయ్య, సత్తయ్య, నల్ల ప్రకాష్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని యోగాసనాలు వేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



భువనగిరి టౌన్ : కలెక్టరేట్‌లో యోగాసనాలు వేస్తున్న అధికారులు



బీబీనగర్ ఎయిమ్స్‌లో యోగాసనాలు వేస్తున్న వైద్యులు



భువనగిరి టౌన్ : జిల్లా కోర్టు ఆవరణలో యోగాసనాలు వేస్తున్న న్యాయమూర్తులు



రామన్నపేట కోర్టు ఆవరణలో..



భువనగిరి టౌన్ : కలెక్టరేట్‌లో యోగా చేస్తున్న అధికారులు



భువనగిరి : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో..



చౌటుప్పల్ : ట్రినిటీ స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



చౌటుప్పల్ రూరల్ : పీపల్‌పహాడ్‌లో యోగాసనాలు వేస్తున్న ఉపాధిహామీ కూలీలు



వలిగొండ : గోకారంలో యోగా చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



మోత్కూరు : జెడ్పీ హైస్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



రాజాపేట : రఘునాథపురం ఉన్నత పాఠశాలలో..



భూదాన్‌పోచంపల్లి జెడ్పీ హైస్కూల్‌లో..



ఆత్మకూరు(ఎం)లో..



సంస్థాన్ నారాయణపురంలో యోగా చేస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్ పైలాన్‌పార్క్‌లో..



తుర్కపల్లిలో యోగా చేస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : విజ్ఞాన్ యూనివర్సిటీలో..



చౌటుప్పల్ : ట్రినిటీ స్కూల్‌లో..



రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



యాదగిరిగుట్ట రూరల్ : స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో..

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి



మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

యాదగిరిగుట్ట : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుండ్లపల్లిలో శనివారం 11ఏళ్ల మోదీ పాలనపై రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందన్నారు. చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళిక, పట్టణ ప్రధాన కార్యదర్శులు జిల్లా భానుచందర్, మందోజు నరేష్, కార్యదర్శి ఆవుల సత్యనారాయణ, దొమ్మాట ప్రభాకర్, పలుగుల సురేష్, సీనియర్ నాయకులు నల్ల వెంకట్‌రెడ్డి, బందారపు మల్లేష్ పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

అడ్డగూడూరు : పీఎం నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని వికసిత్ భారత్ మండల ఇన్‌చార్జ్ జమ్మూ రమేష్, తుంగతుర్తి కో కన్వీనర్ కురాకుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు అధ్వర్యంలో మోదీ 11 ఏళ్ల పాలనపై రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కురాకుల అరుణ, మండల మాజీ అధ్యక్షుడు మేకల ఇమ్మానియల్, ఉపాధ్యక్షుడు దేశబోయిన నాగరాజు కార్యదర్శి పోగుల యాదగిరి, కోశాధికారి మారిటి కుమారస్వామి, కృష్ణారెడ్డి, యాదగిరి, నిమ్మల ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

అడ్డగూడూరు : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలో శనివారం మండల మహాసభను మండల అధ్యక్షుడు సోలిపురం నాగిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దమోదర్‌రెడ్డి , బోలగాని సత్యనారాయణ , జిల్లా కార్యవర్గ సభ్యుడు చేడే చంద్రయ్య, ఉప్పుల ముత్యాలు, చలిగంజి వీరస్వామి, సీపీఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ తదిరతులు సహాయ కార్యదర్శి వెంకన్న చెడిపెల్లి రవీందర్, సుదర్శన్ రెడ్డి, నడేష్, సుందరయ్య, కనయ్య తదితరులు పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించండి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతుల వెల్లువ

సాక్షి, యాదాద్రి : ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య బృందం శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రమేయం ఉన్నశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిధుల కేటాయింపు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, దళిత, గిరిజన వర్గాలపై దాడులు, అట్రాసిటీ కేసులు, భూ పంపిణీ, దళితుల భూ ఆక్రమణలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ చైర్మన్‌కు వినతులు అందజేశారు.

❖ జిల్లా వ్యాప్తంగా ఎరుకల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.

❖ తొలివిడతలో దళిత బంధు పథకం కింద లబ్ధిదారులకు సగం డబ్బులు మాత్రమే వచ్చాయని, పెండింగ్‌లో ఉన్న నగదు మొత్తం ఇచ్చే విధంగా చూడాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు విన్నవించారు.

❖ యాదిరిగుట్ట పట్టణంలో 314 సర్వే నంబర్‌లో కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమికి అంబేద్కర్ భవన్ పేరిట పట్టా ఇవ్వాలని, అంబేద్కర్ భవన్‌కు నిధులు కేటాయించాలని దళిత సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

❖ బీఏఎస్, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలు విడుదల చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

❖ హత్యాయత్నం చేసిన అగ్రవర్గాలపై ఎస్ఐ చర్య తీసుకోవడం లేదని వారిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పోచంపల్లి మండలం కప్రాయిపల్లికి చెందిన సుంకరి రవికుమార్ వినతి పత్రం అందజేశారు.

❖ గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని, తుర్కపల్లి మండలం ముల్కలపల్లిలో సర్వే నంబర్ 92లో భూ సమస్యలు పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కరించాలని భూక్యా సంతోష్ నాయక్ వినతి ప్రతం అందజేశారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో సర్వే నంబర్ 726, 851లో సుమారు 300 ఎకరాల సీలింగ్ భూమిని కారణంగా దళితుల్లో కక్షలు పెరిగి గొడవలు జరుగుతున్నాయని ఆ గ్రామ దళితులు ఫిర్యాదు చేశారు. 1988, 89 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం భూమి లేని నిరుపేద దళితులకు పంపిణీ చేసిందన్నారు. గతంలో అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, న్యాయం చేయాలని గ్రామానికి చెందిన దళితులు బర్ల ఈదయ్య, నల్ల కష్ణ, మాజీ సర్పంచ్ బర్ల ఈదయ్య విన్నవించారు.



దళితుల భూములు కాపాడాలని వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

❖ మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో సర్వే నంబర్ 103 లో గత 40 సంవత్సరాలుగా భూమి లేని దళితులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకొని జీవిస్తున్నామని ఆ భూమి నుంచి బాట కోసం ఇటీవల గ్రామానికి చెందిన కొందరు మా పై దౌర్జన్యం చేస్తూ..కులం పేరుతో దూషిస్తున్నారని, మారణాయుధాలతో మాపై దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పట్టెటి స్వామి, తొంట పాండు కుమార్, తొంట యాదగిరి తొంట బిక్షపతి ఫిర్యాదు చేశారు.

❖ బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలోని దళితుల శ్మశాన వాటిక సర్వే నంబర్ 265, 266 లో సుమారు 2 ఎకరాల 30 గుంటల భూమిలో గోరీల కూల్చివేసి భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బింగి అలివేలు మంగ వినతిపత్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ అన్నా రు. శనివారం మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో ఈ నెల 23న పోచంపల్లిలో నిర్వహించనున్న గొర్రెలమేకల పెంపకందారుల సంఘం సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లకురుమలకు నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డైరెక్టర్ బండారు నర్సింహ కొండె శ్రీశైలం, జంగయ్య, నర్సింహ, మల్లయ్య, సాయిలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

రాజాపేట : వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నేషనల్ పంచాయతీ అవార్డ్స్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ ఆవుల కిషన్, ఎంఈఓ చందా రమేష్, ఐసిడిఎస్ సీడీపీఓ స్వరాజ్యం, ఎస్సై ఉపేందర్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఏఈ వెంకటరమణ, హౌసింగ్ ఏఈ కరుణాకర్, ఏఈవో ఆంజనేయులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌సార్ సేవలు మరువలేనివి

భువనగిరి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ అందించిన సేవలు మరువలేనివని పలువురు నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ జిల్లా మాజీ కోఆర్డీనేటర్ కొల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిష్టయ్య, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, అజమొద్దీన్, ఇస్మాయిల్, శివకుమార్, సుభాష్, సైదులు, నితీష్ పాల్గొన్నారు.

మోత్కూరు : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మోత్కూరులో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు ఎర్రబెల్లి స్వామి, బోడ భాస్కర్, బీసు భాషా, గనగాని నరేష్, బోడ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పలుగుల నవీన్ కుమార్ నాయకులు పరేమష్ యాదవ్ , భాస్కర్ నాయక్, ఎల్లష్, పుట్ట సాయిలు, ఓర్సు భిక్షపతి, జల్లిగం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్ : ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, అల్మాసిపేట కిష్టయ్య, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, తొర్పునూరి నర్సింహ్మ, చిన్నం బాలరాజు, మహేశ్వర్‌రెడ్డి, కొండ యాదగిరి, మహేష్, రమేష్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : జయశంకర్‌సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో..

జయశంకర్ వర్ధంతిని శనివారం విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కందుకూరి కిషోర్, ప్రధానకార్యదర్శి ముటుకుల్లోజు శ్రావణ్‌కుమార్, కొండోజు సంతోష్‌కుమార్, సంపూర్ణచారి, కూరెళ్ల బ్రహ్మాచారి, వెంకటాచారి, మల్లికార్జున్, నాగేష్, పాండు, శ్రీనివాస్, ప్రసాద్, సంతోష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సంగిశెట్టి క్రిష్టఫర్, మారగోని శ్రీనివాస్, క్లోం లక్ష్మారెడ్డి, గందమల్ల బాలయ్య, బత్తిని సహదేవ్, రవీందర్, చిలుగురి సత్తిరెడ్డి, వరికుప్పల మల్లేశం, కాసుల కృష్ణ మంటి రమేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ నాయకులు సందెగల్ల పెద్దులు, శ్రీనివాసచారి, ప్యారారం రాములు, పొట్ట బాల్‌నర్సింహ, భాస్కర్ చారి, నరేష్ చారి. సత్తయ్య, చంద్రశేఖర్, లింగయ్య, మధు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో గుడిసెలు



గుడిసె వేస్తున్న జలాల్‌పురం గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురంలోని సర్వే నంబర్ 80లోని ప్రభుత్వ భూమిలో శనివారం గ్రామస్తులు గుడిసెలు వేసుకున్నారు. గ్రామంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేని పేదలు ఎంతో మంది ఉన్నారని, ప్రభుత్వ భూమిని స్థానికులకు కాకుండా స్థానికేతరులకు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని గుడిసెలు వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారంతా ప్రతిఘటించడంతో అధికారులు వెనుదిరిగి పోయారు. ఈ కార్యక్రమంలో గోరంటి ప్రదీప్‌రెడ్డి, నక్క శ్రీనివాస్‌రెడ్డి, ఆగయ్య, భాస్కర్, పర్వతం రంగయ్య, స్వామి, నరేశ్‌కుమార్, శ్రీరాములు, శివాజీ, మహేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అక్రమ నిర్మాణం కూల్చివేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తంగడపల్లి క్రాస్‌రోడ్డు వద్ద శ్రీవాణి హోటల్ పక్కన గల అక్రమ నిర్మాణాన్ని శనివారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఆ ప్రాంతంలో డ్రెయినేజీ ఉండగా దానిపై అక్రమంగా మడిగెను నిర్మించారు. ఆ నిర్మాణంపై ఫిర్యాదులు రావడంతో అధికారులు జేసీబీ యంత్రంతో కూల్చివేయించారు.

చర్య తీసుకోవాలి

అడ్డగూడూరు : మండల పరిధిలోని గోవిందాపురంలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ చేసిన ప్రహరీని ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పెరిక లింగయ్య, బుర్రు ప్రభాకర్, పెరిక పిచ్చయ్య, చంద్రయ్య, పాపయ్య తదితరులు ఉన్నారు. ప్రహరీ ధ్వంసం చేసిన వారిపై అంబేద్కర్ యువజన సంఘం సంఘం అధ్యక్షుడు వంగూరి నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

పేదల సొంతింటి కల సాకారం

భువనగిరిటౌన్ : పేదల సొంతింటి కల సాకారమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ అన్నారు. శనివారం పట్టణంలోని తాతానగర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో మంజుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గ్యాస్ చిన్న, కిరణ్ పాల్గొన్నారు.

ఆయూష్ డాక్టర్ డిప్యుటేషన్ రద్దుచేయాలి

మోత్కూరు : మండల కేంద్రంలోని ఆయూష్ ఆస్పత్రి డాక్టర్ డిప్యుటేషన్ రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆసుపత్రి ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్య తీసుకోవాలి

భువనగిరి : అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్య తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం డీఐఈవో రమణికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కమిటీ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, నాయకులు చిప్పలపల్లి వంశీకుమార్, తరుణ్‌మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.